17వ వసంతంలోకి
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 8 డిసెంబర్ 2023
పేజీలు : 8

## సీఎంను కలిసిన ఎమ్మెల్యే



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డి యావత్ తెలంగాణ సమాజానికి మంచి చేయాలని ఆకాంక్షించారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామని, కాంగ్రెస్ పాలనలో సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలను వీర్లపల్లి తెలిపారు.

# తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్

**▶▶ వికారాబాద్ ఎమ్మెల్యేకు దక్కిన గౌరవం ▶▶ రాజకీయాల్లో ఆయన ప్రస్థానం ఇదే..**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(డిసెంబర్07) :
తెలంగాణ అసెంబ్లీ నూతన స్పీకర్‌గా వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. వికారాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రసాద్ కుమార్ గతంలో చేనేత,జౌళి శాఖ మంత్రిగా పని చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో 2008లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి టీఆర్ఎస్ అభ్యర్థి చంద్రశేఖర్‌పై గెలిచి తొలిసారి అసెంబ్లీకి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు. అలాగే, 2009లో జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి ఎ.చంద్రశేఖర్ పై 4,859 ఓట్ల మెజారిటీతో గెలిచి రెండోసారి ఎమ్మెల్యేగా గడ్డం ప్రసాద్ కుమార్ గెలిచారు.అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి హాయాంలో చేనేత, జౌళీ శాఖ మంత్రిగా పనిచేశారు. ఆ తరువాత 2014 - 2018లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఈసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడంతో మరోసారి ఆయనకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గా సముచిత స్థానం దక్కింది. గడ్డం ప్రసాద్ కుమార్ అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నికకావడం పట్ల వికారాబాద్ తో పాటు జిల్లా వాసులు అందరు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మహేశ్వరం నియోజకవర్గ ప్రజల గుండె చప్పుడుగా పనిచేస్తా

**▶▶ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ▶▶ మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు ఒక సేవకురాలిగా సేవ చేస్తా**

**▶▶ గ్రామాల అభివృద్ధి-సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తా.. ▶▶ మహేశ్వరంలో జరిగిన విజయోత్సవ సభలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి**





మహేశ్వరం, మేజర్ న్యూస్ ( డిసెంబరు 7): మహేశ్వరం నియోజకవర్గ ప్రజల గుండె చప్పుడుగా పనిచేస్తామనిఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో విజయోత్సవ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబిత ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ...గత తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలో ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధిను చూసి గెలి పించిన ప్రజలందరికీ మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. రానున్నది ఎన్నికల కాలమని, అన్ని ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. నన్ను గెలిపించిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో పర్యటిస్తానని,ప్రజల కష్టసుఖాల్లో ఉంటామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్తానని, అందరికీ అండగా ఉంటానన్నారు.తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.అభివృద్ధిలో సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు, అభిమానులు సబితా ఇంద్రారెడ్డిని ఘనంగా సన్మానించారు. వారందరికీ సబితమ్మ ధన్యవాదాలు తెలిపారు.అంతకుముందు దేవాలయంలో పూజలు నిర్వహించారు, అనంతరం భారీ ర్యాలీగా సమావేశ స్థలానికి తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునిత అంద్య నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్, కరోళ్ళ చంద్రయ్య ,నవీన్, వివిధ గ్రామాల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తీరు మారలే...!

**▶▶ నిన్న తహసీల్దార్ నేడు డిప్యూటీ తహసీల్దార్**

**▶▶ సమయపాలన పాటించకపోవడంలో నువ్వా నేనా అన్నట్లు విధుల నిర్వహణ ▶▶ పై స్థాయి అధికారులు చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం ఏమిటో...?**

**▶▶ ఉన్నత స్థాయి అధికారుల పక్కన తెలిసినవారు ఉండడమే దీనికి కారణమా ▶▶ ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు చర్యలు తీసుకుంటారో..??వదిలేస్తారో..?? వేచిచుడాలి....!!**



లేట్‌గా వస్తున్న అధికారులు.

నవాబుపేట్,మేజర్‌న్యూస్(డిసెంబర్07)ః ఉద్యోగం రాక ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటుంటే...ఉద్యోగం వచ్చిన కొందరు సమయ పాలన పాటించక మమ్మల్ని ఎవరేం చేస్తారులే అనే విధంగా వారి విధులను నిర్వహించడం విమర్శలకు దారితీస్తున్నాయి.నిన్న తహసిల్దారు నేడు డిప్యూటీ తహసీల్దార్ సహా మరి కొంతమంది సిబ్బంది సమయపాలన పాటించకుండా ఉదయం 10 గంటల 46 నిముషాలలు తమ కార్యాలయానికి రావడం చూస్తుంటే వారు తన విధులు ఎంత సక్రమంగా నిర్వహిస్తున్నారనేది తెలుస్తుంది.బుధవారం పలు దిన పత్రికల్లో వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల రెవిన్యూ సిబ్బంది సమయపాలన పాటించడం లేదని వార్త కథనాలు వెలువడిన కూడా గురువారం ఉదయం డిప్యూటీ తహసీల్దార్ మరి కొంతమంది సిబ్బంది మాపై చర్యలు ఎవరూ తీసుకోరని ధీమాతోనో ఏమో కానీ సమయపాలన పాటించకుండా లేటుగా కార్యాలయానికి రావడం జరిగింది. ఇదే విషయంపై డిప్యూటీ తహసిల్దార్ ని వివరణ కోరగా సమయానికి బస్సులు రావడం లేదని చెప్పుకొచ్చారు.ఒక బాధ్యత గల ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి సమయపాలన పాటించకుండా బస్సులు రావడం చెప్పడం ఎంతవరకు సమంజసమని విమర్శలు వస్తున్నాయి.వార్తపత్రికలో కథనాలు వచ్చినా, సమయపాలన పాటించకుండా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్న కూడా పై స్థాయి అధికారులు మాత్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అని పత్రికల్లో వచ్చిన వార్తను చదివిన వారు అనుకుంటున్నట్టు వినికిడి.సమయపాలన పాటించడం పోవడం అనేది పై స్థాయి అధికారుల కానీ సైగలోనే జరుగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తహసీల్దార్ కార్యాలయంలో పని చేసే కొందరి సిబ్బంది సంబంధించిన వారు పై స్థాయి అధికారుల పక్కన ఉండడమే దీనికి కారణమని ఇదే అలుసుగా భావించి సమయపాలన పాటించడం లేదని తెలుస్తుంది.

# రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారంతో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు



కందుకూరు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడంతో కాంగ్రెస్ నాయకులు సంబురాలు నిర్వహించారు. గురువారం కందుకూరు మండలం లేమూర్ గ్రామంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మూల హన్మంత్‌రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, అందుగుల సత్యనారాయణ, జంగిలి వీరేష్, మూల ఇంద్రారెడ్డి నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి , మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పోరాటాలు, త్యాగాల పునాదులతో ఏర్పడిని తెలంగాణను కేసీఆర్ తన సొంత జాగీర్‌గా భావించారన్నారు. అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి దివాల తీసారని ఆరోపించారు. ఎన్నో ఆశయాలు, ఆకాంక్షలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర రాచరిక దొరల పాలనలా సాగించారని అన్నారు. కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని కూని చేసిన, కాంగ్రెస్ పాలనలో ప్రజస్వామ్య పురుద్ధరణే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి పని చేస్తారని ఈసందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో మధుకర్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, కాశం శెట్టి కిషన్, గూడూరు రవిందర్‌రెడ్డి, ఎండి షకిల్, భాస్కర్, బుక్క పాండురంగారెడ్డి, అరవింద్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ల అభివృద్ధికి చొరవ : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో క్రిస్టియన్‌ల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. గురువారం ఫెడరేషన్ ఆఫ్ ఆల్ చర్చిస్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ బీజేఎంసీ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో క్రిస్టియన్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా సత్వరమే తనకు తెలియజేయాలని, వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవన్‌కుమార్, నరేందర్‌బాబు, శ్రీనివాస్‌రావు, ప్రమీలా కుమారి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార సభలో పాల్గొన్న జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్07):తెలంగాణ రెండవ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డి సభలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడూరు శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్నా రవికుమార్. ఈ కార్యక్రమంలో రమేష్, నరసింహ, రాజు పాల్గొన్నారు.

## సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07) : కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం జరుగుతుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ అద్యక్షులు మహమ్మద్ అమీన్ అన్నారు. గురువారం ప్రమాణ స్వీకారం నేపథ్యంలో వారు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సయ్యద్ రహీమ్ హుస్సేన్, సయ్యద్ సందాని, మహ్మద్ పాషా, అర్జున్‌కుమార్, మహ్మద్ అకీల్, మహ్మద్ మక్బూల్, సయ్యద్ ఇర్ఫాన్ హుస్సేన్, సయ్యద్ రుబ్బు, సయ్యద్ సైఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వేగం పెంచాలి

### కోడ్ ముగిసింది...పాలనలో నిమగ్నమవ్వండి..డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 07):ఎన్నికల కోడ్ ముగిసిందని,అధికార యంత్రాంగం పాలనలో వేగం పెంచి, ప్రజా సమస్యలను పరిష్కరించాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ ఆదేశించారు.అసెంబ్లీ ఎన్నికల ముగిసిన సందర్భంగా కె.రవికుమార్ అధికారులకు పలు సూచనలు చేశారు.జాప్యంలో ఉన్న దస్త్రాల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు తెలిపిన సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కమిషనర్ ఆయా విభాగముల అధికారులను ఆదేశించారు.రోడ్లను, డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని మునిసిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఏమైన సమస్యలు ఉంటే వాటిని గుర్తించి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. వర్షాలు పడుతున్న సందర్భంగావ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ కె.రవికుమార్ తెలిపారు.సమస్యలపై నిర్లక్ష్యం వహించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా బీఆర్ఎస్ నాయకులు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 07): బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకులు అభిమానులు స్నేహితుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. గురువారం రేవంత్‌రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్‌కట్ చేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జయప్రకాష్‌రెడ్డి, ఎస్.శ్రీకాంత్‌రెడ్డి, బాబుల్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఎం.శ్రీకాంత్, నవీన్, నేహాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం నేపథ్యంలో బాణాసంచా కాల్చిన వట్టినాగులపల్లి గ్రామస్థులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07) : ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని వట్టినాగులపల్లి కాంగ్రెస్ నాయకులు తెలిపారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో స్థానికంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చారు. అనంతరం పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07) : ఎల్బీ స్టేడియంలో గురువారం జరుగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు డప్పు నవీన్‌కుమార్



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07) : గోపాల్ గురుస్వామి 18 వ మహాపడిపూజను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ శ్రీశ్రీశ్రీ జ్ఞాన వెంకటేశ్వర స్వామి ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. పడిపూజా కార్యక్రమంలో అయ్యప్పల శరణు ఘోషలతో ఆ ప్రాంతం మారుమోగింది.

## ప్రకాశ్‌గౌడ్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బషీర్



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): తెలంగాణ సాధరణ ఎన్నికల్లో రాజేంద్ర నగర్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన ప్రకాశ్‌గౌడ్‌ను గండిపేట బిఆర్ఎస్ మైనార్టి ప్రసిడెంట్ బషీర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తప్పకుండా అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ అధ్యక్షులు బుద్దొలు శ్రీరాములు, శ్రావణ్, సురేఖ, సయ్యద్ అబ్దుల్ రహీమ్, కలీమ్, ఫయాజ్, నూర్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తరలిన ముజాహిద్ పూర్ కాంగ్రెస్ నాయకులు



రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకార కార్యక్రమంలో ముజాహిద్ పూర్ కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07)తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయబోతున్న సందర్భంగా హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంకు ముజాహిద్ పూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ సుభిక్షంగా మారబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చంద్ర భూపాల్ రావు, పంచాయతీ కో ఆప్షన్ సభ్యులు మహమూద్ అలీ, వార్డు సభ్యులు గుండ బాలకృష్ణయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షర్ఫుద్దీన్, యూత్ అధ్యక్షులు ఉప్పు సోమలింగం, ఉప అధ్యక్షులు వేముల రాములు, కార్యదర్శి భాస్కర్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, చాపల నరసింహ, కాకి ఆనందం, తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల వనదుర్గమాతకు ప్రత్యేక పూజలు

● మాజీ ఎంపీపీ ఒగు మల్లయ్య



వెల్దుర్తి మండలం... 

వెూమిన్ పేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మరియు తెలంగాణ నూతన అసెంబ్లీ స్పీకర్ గా గడ్డం ప్రసాద్ కుమార్ ను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించడంతో వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ఏడుపాయల వన దుర్గ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని మాజీ ఎంపీపీ ఓగు మల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కెసిఆర్ ప్రభుత్వ పాలనలో ప్రజలు విసుకు చెందారని అందుకే ప్రజలు మార్పు కోరి కాంగ్రెస్‌ను గెలిపించారన్నారు. 6 గ్యారెంటిలతో రాష్ట్ర నీఅభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎం మల్లా రెడ్డి నాయకులు నరసింహారెడ్డి ప్రభాకర్ రెడ్డిని తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు అండగా ఉంటాం..

★ సర్పంచ్ శాంతి తులసి రామ్



వివాహ కానుక అందిస్తున్న సర్పంచ్ శాంతి తులసిరామ్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): పేదింటి అమ్మాయి పెళ్లిళ్లకు అండగా ఉంటామని సర్పంచ్ శాంతి తులసి రామ్ అన్నారు. గురువారం మండ ల పరిధిలోని పటేల్ చెరువు తాండకు చెందిన నేనవాత్ చాంది బాయ్ దక్యా నాయక్ కూతురు జ్యోతి వివాహానికి కానుకగా ఒక క్వింటాల్ బియ్యం, 15 కిలోల వంటనూనె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పేదింటి అమ్మాయి పెళ్లిలకు తనకు తోచిన సహాయం చేయడంతో ఎంతో ఆనందంగా ఉందన్నారు. పేదింటి వారి వివాహానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ గ్రామ అధ్యక్షులు గఫార్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాము నాయక్, వార్డు సభ్యులు ఉమ్ల నాయక్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు

● నూతన ప్రభుత్వంలో విధులు సమర్ధవంతంగా నిర్వహిస్తాం ● టీఎన్జీవో'స్ జిల్లా అధ్యక్షుడు రవి ప్రకాష్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల విధుల్లో చురుగ్గా పాల్గొని తమ విధులను విజయవంతంగా పూర్తి చేసుకున్న ఉద్యోగులం దరికీ మేడ్చల్ జిల్లా టి.ఎన్.జీ.వో'స్ జిల్లా అధ్యక్షు లు రవి ప్రకాష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అలాగే,తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్య మంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం, పదవీ బాధ్యతలు స్వీకరించి నందున శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియ న్‌లోని ఉద్యోగులందరి హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని సమర్ధవంతంగా క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో పూర్తి సహకారం, అందిస్తామన్నారు. చాలాకాలం నుండి పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల సమస్యలు కొత్త ప్రభుత్వం తీరుస్తుందన్న ఆశాభావాన్ని రవి ప్రకాష్ వ్యక్తం చేశారు.

## కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటాం

కాంగ్రెస్ బ్లాక్ బి అధ్యక్షులు కర్రే భరత్ కుమార్



ఆర్థిక సహాయం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07):కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని కాంగ్రెస్ బ్లాక్ బి అధ్యక్షులు కర్రే భరత్ కుమార్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండలం పరిధిలోని ఇప్పాయి పల్లి గ్రామానికి చెందిన ఎర్రం సురేష్ కాంగ్రెస్ కార్యకర్త అనారోగ్యంతో మరణిం చడంతో స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న భరత్ కుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ... పార్టీ కార్యకర్తలను, వారి కుటుంబాలను ఎల్లప్పుడూ కంటికి రెప్పలా కాపాడుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కనకం మొగులయ్య, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతా రెడ్డి అనంతగిరి ప్రదీక్షణ



గిరి ప్రదిక్షణ చేస్తున్న సునీతారెడ్డి.

వికారాబాద్,మేజర్‌న్యూస్(డిసెంబర్07):హిందూ జనశక్తి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 25 కిమీ అనంతగిరి ప్రదీక్షణ ను జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీతారెడ్డి కూడా గిరి ప్రదీక్షణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఆలయ అభివృద్ధికి ఇప్పటికే భారీగా నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఆనంత గిరుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్థనీడా మానిక్ ప్రభు మహరాజ్ స్వామిజీ, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, కౌన్సిలర్లు శ్రీదేవి, గీత, సదానంద్ రెడ్డి, అప్రాది నర్సింహులు, కె శ్రీనివాస్ యాదవ్, అంజిరెడ్డి పాల్గొన్నారు.

# వికారాబాద్ ప్రజలకు చిగురించిన ఆశలు

● జిల్లాకు చెందిన రేవంత్ రెడ్డి, ప్రసాద్ కుమార్‌లకు కీలక పదవులు ● హర్షం వ్యక్తం చేస్తున్న వికారాబాద్ జిల్లా ప్రజలు

వికారాబాద్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 07): వికారాబాద్ జిల్లా చాలా వెనుకబడిన జిల్లా అని అందరికి తెలిసిందే.. ఉత్తర తెలం గాణ ప్రాంతం అభివృద్ధి చెందినంత దక్షణ తెలంగాణ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదు.. వికారాబాద్ జిల్లా అన్ని రంగాల్లో ఆమడ దూరంలో ఉంది. అందుకు గాను ఈ అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లా ప్రజలు మార్పుకోరుకోవడంతో నాలుగు అసెంబ్లీ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు పట్టం కట్టారు. ఈ జిల్లాతో పాటు తెలంగాణ వ్యాప్తంగా కాం గ్రెస్ పార్టీకి 65 సీట్లు రావడంతో రాష్ట్రంలో అధికారం చేపట్టింది. దీంతో తెలంగా ణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో స్థానిక ప్రజలు ఉత్సాహం వ్యక్తం చేస్తున్నారు. అందులో కోడంగల్‌కు చెందిన ఎనుముల రేవంత్ రెడ్డికి సీఎం పదవి రావడం, వికారాబాద్ ఎమ్మెల్యే ప్రసాద్ కుమార్ అసెంబ్లీ స్పీకర్‌గా నియమించ డంతో స్థానిక ప్రజలకు ఆశలు చిగురించాయి. వికారాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు నేతలకు కీలక పదవులు వరించడంతో ఇక్కడి ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




## చక్రస్నానంతో ముగిసిన అనంతగిరి కార్తీక మాస ఉత్సవాలు



స్వామి వారికి చక్రస్నానం నిర్వహిస్తున్న దృశ్యం.

వికారాబాద్,మేజర్‌న్యూస్(డిసెంబర్07):అనంతగిరిలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి వారి జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం 11.00 లకు స్వామి వారికి చక్ర స్నానం నిర్వహించారు.ఇట్టి చక్రతీర్థం కార్యక్రమంతో జాతర ఉత్సవాలు ముగిసాయి.కార్తీక మాసం మంగళవారం వరకు ముగుస్తుంది.అంత వరకు భక్తులు స్వామి వారి దర్శనానికి అధిక సంఖ్యలో వస్తారు. ఆలయ ధర్మకర్త ఎన్. పద్మనాభం ద్వారా పూజా కార్యక్రమాలు జరిపించడం జరిగింది.ధర్మకర్త యోగ విన్యాసాలతో భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని ఆలయ ఈవో టి.నరేందర్ తెలిపారు.

# అనే.. నేను


























## ఘనంగా జీఎస్ఐటీఐ ఆవిర్భావ దినోత్సవం - 48వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సంస్థ



హయత్ నగర్, మేజర్ న్యూస్: జీఎస్ఐటీఐ శిక్షణా సంస్థ డిసెంబర్ 7, 1976న ప్రారంభించి విజయవంతంగా 47 ఏండ్లుగా భూవైజ్ఞానిక సంబంధిత విషయాల్లో శిక్షణ ఇస్తూ 48 వ సంవత్సరంలోకి అడుగు పెడుతుందని ప్రజా సంబంధాల అధికారి, డాక్టర్ మల్లేశ్ గంజి తెలిపారు. గురువారం భారతీయ భూవైజ్ఞానిక సర్వే శిక్షణా సంస్థ (జీఎస్ఐటీఐ) 48వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డా.మాథ్యూ జోసెఫ్ నేతృత్వంలో నాగోల్ బండ్లగూడలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ జనరల్ (రిటైర్డ్) డా. ఎన్. కుటుంబరావు, అదనపు డైరెక్టర్ జనరల్ సి. హెచ్. వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కాగా, డైరెక్టర్ జనరల్ జనార్దన్ ప్రసాద్ ఆన్లైన్ ద్వారా పాల్గొని జీఎస్ఐటీఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, డ్రోన్ టెక్నాలజీ, లిడార్ వంటి అధునిక రంగాల్లో శిక్షణను అందిస్తుందన్నారు. రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ కుటుంబరావు మాట్లాడుతూ హైదరాబాద్లోని జీఎస్ఐటీఐ ప్రధాన కార్యాలయం, ఫీల్డ్ ట్రైనింగ్ సెంటర్లు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రాంతీయ శిక్షణా విభాగాలు కొత్తగా రిక్రూట్ అయిన జియో సైంటిస్టులకు శిక్షణనిస్తాయి, జీఎస్ఐ ఉద్యోగులకు అధునాతన శిక్షణను అందిస్తాయని తెలిపారు. అదనపు డైరెక్టర్ జనరల్ హెచ్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గతంలో జీఎస్ఐటీఐ కి 5 ఏండ్ల పాటు హెచ్వోడీగా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని, ఈ సంస్థ అభివృద్ధిలో భాగమైనందుకు గర్వంగా ఉందన్నారు. డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డా. మాథ్యూ జోసెఫ్ మాట్లాడుతూ కొత్తగా రిక్రూట్ చేసిన జియోసైంటిస్టు, జీఎస్ఐ ఉద్యోగులకు మాత్రమే కాకుండా దేశంలోని జియోసైంటిఫిక్ కమ్యూనిటీకి చెందిన అనేక ఇతర సంస్థలకు కూడా శిక్షణను అందించనున్నట్లు పేర్కొన్నారు. వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో శిక్షణా సంస్థ అధ్యాపకులు, అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పట్టభద్రుని పట్టాకి ఆర్థిక సాయం



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): కుల్కచేర్ల గ్రామం వికారాబాద్‌కి చెందిన వెంకన్న అను పట్టభద్రుడు ఉద్యోగం లేక మణికొండలోని అడ్డా కూలీగా పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తూ మరోక పక్క ఉన్నత చదువు కోసం కర్ణం పద్మావతి మెమోరియల్ కాలేజ్‌లో యం.ఎ పోలిటికల్ సైన్స్ చదివి 2022 సంవత్సరంలో పాసయ్యాడు. కాని ఆర్థిక ఇబ్బందుల వల్ల సాధించిన పట్టాని పొందలేక వీ ఆర్ ఫర్ యు సహయోగ్ చారిటబుల్ ట్రస్టు సభ్యులను కలిసి విషయం గురించి వివరించగా వెంటనే కాలేజికి ఉన్న రుసుమును కట్టి సర్టిఫికేట్లను వెంకన్నకి అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ మరిచిపోలేని సాయం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## స్టేట్ టైగర్‌కి యంగ్ టైగర్ శుభాకాంక్షలు

**తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని ఇంటివద్ద కలిసి అభినందనలు తెలిపిన నవీన్ యాదవ్**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ లో రేవంత్ రెడ్డి ఇంటివద్ద జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నవీన్ యాదవ్ కలిసి అభినందనలు తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి కి ఎల్లప్పుడూ జూబ్లీహిల్స్ ప్రజలు అండగా ఉంటారని, రాష్ట్రాభివృద్ధిలో తమ వంతు కృషి అందిస్తామని నవీన్ యాదవ్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి సహాయ సహకారాలు అందించాలని నవీన్ యాదవ్ విజ్ఞప్తి చేసారు.

## అంబేద్కర్ అణగారిన వర్గాల గొంతుక

**ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్**



అంబర్‌పేట, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ పితామహుడు డా. భీం రావు రంజీ అంబేద్కర్ అణగారిన వర్గాల గొంతుక అని, సమాజంలో సామాజికంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేశారని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ కొనియాడారు. సామాజిక న్యాయం సృష్టికర్త డా. బిఆర్. అంబెడ్కర్ 67వ వర్ధంతి సందర్బంగా గురువారం హైదరాబాద్, ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబెడ్కర్ విగ్రహానికి డాక్టర్ దిడ్డి సుధాకర్, ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, డా. అంబేద్కర్ చెప్పిన సూత్రాలను పాటిస్తామని ప్రమాణం చేశారు. ఈ సందర్బంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలకు విద్య, అధికారం లభించిన తర్వాత బానిసత్వం, అన్యాయం నిర్మూలించబడుతుందని అంబేద్కర్ విశ్వసించారని పేర్కొన్నారు. డాక్టర్ అంబేద్కర్ పిల్లలను స్వతంత్రులుగా మార్చడానికి వారికి మంచి విద్యను అందించాలని కలలు కన్నాడని, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని, నిరుపేద కుటుంబాల పిల్లలకు విద్యనందించేందుకు అంకితభావంతో వ్యవహరిస్తోందని అయన తెలిపారు. సామాజికంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన బాబా సాహెబ్ అంబెద్కర్ బోధనలను అనుసరించే ఏకైక పార్టీ దేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ మాత్రమే అని అయన అన్నారు. భారతదేశ సామాజిక మరియు రాజకీయ దృశ్యాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన దూరదృష్టి గల అంబెద్కర్ వంటి నాయకుడి జీవితం మరియు సేవలను ప్రజలందరూ స్మరించుకోవలసిన అవసరం ఉందని డాక్టర్ దిడ్డి సుధాకర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆప్ మహిళా విభాగం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హేమ జిల్లోజు, నర్సింగ్ యమునా గౌడ్, ఆర్థిక కార్యదర్శి మంచాల శ్రీకాంత్, వికలాంగుల కమిటీ అధ్యక్షులు దర్శనం రమేష్, అధికార ప్రతినిధి జావీద్ షరీఫ్, నేతలు శ్రీనివాస్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎంగా రేవంత్ ప్రమాణస్వీకారం పట్ల సంబురాలు



మాడ్గుల, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 07) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం పట్ల మాడ్గుల మండలం అప్పారెడ్డి పల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు, గ్రామ కో ఆప్షన్ సభ్యులు కాస సత్యనారాయణ ఆద్వర్యంలో రేవంత్ ముఖ్యమంత్రి గా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ బాణా సంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాస చంద్రయ్య, ఉడుతల లాలయ్య, పల్లేటి చంద్రయ్య ,పల్లేటి రాములు, కాస వెంకటయ్య, కాశన్న, ఉడుతల యాదయ్య, అల్లి బుచ్చయ్య, కాస వెంకటయ్య, గౌరవరం కొండల్ రెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన నాయకులు



హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ డిప్యూటీ సీఎం, రెవెన్యూ శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్కను పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం హయత్ నగర్ పరిధిలోని మునుగనూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దర్శన్ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా కపిల్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్07):జల్ పల్లి మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కపిల్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మనోజ్, కిట్టు, మహేష్, సుమిత్, పలువురు బిజెపి కార్యకర్తలు కపిల్ గౌడ్ కు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డికి క్షీరాభిషేకం



హయత్ నగర్, మేజర్ న్యూస్: నూతనంగా ప్రమాణ స్వీకారం చేస్తున్న తెలంగాణ రెండో సీఎంగా రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలువుతూ క్షీరాభిషేకం చేశారు. గురువారం తారామతిపేట, తట్టిన్నారం గ్రామస్తులు క్షీరాభిషేకం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు అభివృద్ధి పథకాలను ముందుకు తీసుకురావాలని పేదలను ఆదుకోవాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మబ్బు మైసమ్మ, సంపూర్ణ, బలమని, ధనమ్మ, సురేఖ, విజయ, చంద్రకళ, మంగ, కలమ్మ, బలమ్మ, లక్ష్మమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ రాయబారం

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ కల్పనా కళానికేతన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో శ్రీకృష్ణరాయబారంలో శయన దృశ్యం ను ప్రదర్శించారు. కల్పనా కళానికేతన్ వ్యవస్థాపకులు డి.జంగయ్య గౌడ్,సాంబశివారెడ్డి ఈ పద్యనాటకంలోనటించారు. ఎంకేరాము-రసమయి, పి.శ్రీనివాసరావు,శ్రీదేవి తదితరులు అతిథులుగా పాల్గొన్నారు.జంగయ్యగౌడ్‌ను ప్రదర్శించారు.

# జోరుగా కాంగ్రెస్ సంబరాలు

## ● రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ప్రమాణం పురస్కరించుకుని కీసరలో కాంగ్రెస్ నేతల హల్చల్
## ● కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ, విజయోత్సవ ర్యాలీ



కీసరలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తున్న నేతలు

కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ వేడుక సంబరాలు కీసరలో అంబరానంటాయి. తెలంగాణ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం ఎల్బీ స్టేడియంలో అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. ఈమేరకు కీసర మండల కాంగ్రెస్ పార్టీ నేతలు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి, అమరవీరుల స్థూపంకు, అంబెద్కర్ విగ్రహంకు నివాళులు అర్పించి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం దొరల గడీలో పదేళ్లు బందీగా మారిపోయిందని దానిని నేడు కాంగ్రెస్ పార్టీ రేవంత్ ముఖ్యమంత్రిగా దొరల గడీలు బద్దలు కొట్టడం జరిగిందన్నారు. ప్రగతి భవన్ ముందున్న 22అడుగుల ఇనుపకంచె తొలగింపే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ సబండ వర్గాలకు న్యాయం చేస్తున్నాడని ఇచ్చిన 6గ్యారెంటీలు రేవంత్ సర్కార్ త్వరలోనే అమలు చేస్తుందని ఆశాభావం తెలియజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల కృష్ణ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి, కీసర గ్రామ శాఖ అధ్యక్షుడు జూపల్లి రవీందర్, మండల వైస్ ఎంపీపీ జె.సత్తిరెడ్డి, వార్డ్ సభ్యులు రామిడి స్వప్న, ముద్దం వెంకటేష్ యాదవ్, రామారం ప్రదీప్, నాయకులు తటాకం అభిలాష్, దయనంద్ గౌడ్, ఖాజామోనుద్దీన్, మొరుగు నవీన్, శివలింగల శ్రీనివాస్ గౌడ్, కందాడి సత్తిరెడ్డి, మల్లేష్ యాదవ్, రాజు యాదవ్, చితర్ల మహేష్ గౌడ్, రామారం అరుంధతి, గుర్రం పరమేశ్వర్ రెడ్డి, చర్లపల్లి కృష్ణ రెడ్డి, ఎం.డి అన్వర్, శ్రీశైలం యాదవ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను కలిసిన గంగారం నాయకులు



ఎమ్మెల్యే ప్రసాద్ కుమార్‌ను కలిసిన గంగారం నాయకులు

వికారాబాద్ రూరల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ గంగారం 16వ వార్డు నాయకులు పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా నూతనంగా నియమితులైన, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌ను గంగారం సీనియర్ నాయకులు ఎర్రోళ్ల రాజు ఆద్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు అసెంబ్లీ స్పీకర్‌గా నియమితులైన ప్రసాద్ కుమార్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డుకు చెందిన హన్మంతు, ఉస్మాన్, గౌరిశంకర్, ఆసిఫ్, రాములు తదితరలు ఉన్నారు.

## రాంమ్మోహన్ రెడ్డి గెలుపుతో పరిగి అభివృద్ధి

### ★ యువజన కాంగ్రెస్ నాయకులు భాను చందర్



పరిగి మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): పరిగి శాసన సభ్యులుగా ఎన్నికైన డాక్టర్ టి. రాం మ్మోహన్ రెడ్డి గెలుపుతో పరిగి నియోజక వర్గం అభివృద్ధి చెందుతుందని యువజన కాంగ్రెస్ నాయకుడు పి. భాను చందర్ అన్నారు. గురు వారం ఆయన మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ... గతంలో ఎమ్మెల్యేగా పని చేసినప్పుడు నిరంతరం పరిగి ప్రజల కోసం, అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకుడు రాంమోహన్ రెడ్డి అని అన్నారు. ఈ ఎన్నికలలో రాంమోహన్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందగా అధిష్టానం పరిశీలించి రాంమోహన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఇటు పరిగి లో రాం మోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా, అటు రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి రేవంత్ రెడ్డి చేపట్టగా జిల్లా వ్యాప్తంగా అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తరలిన మండల కాంగ్రెస్ నాయకులు



హైదరాబాద్ తరలి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయబోతున్న సందర్భంగా గురువారం కుల్కచర్ల మండల కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోగు. వెంకటయ్య గౌడ్, యువ నాయకులు కుమ్మరి స్వామి, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్, భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు ఐలగారి కృష్ణయ్య, నాయకులు చెవిటి వెంకటేష్ గౌడ్, కర్రే .వినోద్, సోషల్ మీడియా ఇంఛార్జి కొమ్ము శ్రీనివాస్, పోతగల బాలకృష్ణ, బాబు, వెంకటేష్, బాబు, రవి, సత్యం, బాలయ్య, మైబెల్లి, శ్రీను, బాను, మురళి, గణేష్ తదితరులు ఉన్నారు.

## కోడెల అమ్మకం బహిరంగ వేలం పాట ద్వారా రూ.లక్ష ఆదాయం



వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం.

వికారాబాద్,మేజర్‌న్యూస్(డిసెంబర్07):అనంతగిరిలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవస్థానం కార్తీక మాసం జాతర సందర్భంగా విరాళంగా వచ్చిన చిన్న కోడెద్దులను గురువారం ఆలయం వద్ద బహిరంగ వేలం పాట నిర్వహించగా గోదాంగుడా,కేరెల్లి, ఆలంపల్లి,తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు. 12 చిన్న కోడెద్దుల కు గాను రూ. 100000/- ఒక లక్ష రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ ధర్మకర్త ఎన్.పద్మనాభం,ఈఓ టి. నరేందర్ తెలిపారు.

## రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి బయలుదేరిన పరిగి కాంగ్రెస్ నాయకులు



ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి వెళ్తున్న పరిగి కాంగ్రెస్ నాయకులు

పరిగి మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): గురువారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో తెలంగాణ ముఖ్యమంత్రిగా కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరశురాం రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరశురాంరెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా నియమించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనందం, థౌర్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పరిగి, షాద్ నగర్ ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపిన లాల్ కృష్ణ ప్రసాద్

పరిగి మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): పరిగి, షాద్ నగర్ నియోజక వర్గ ఎమ్మెల్యేలు డాక్టర్ టి.రాం మ్మోహన్ రెడ్డి, వీర్లపల్లి శంకర్ లను గురువారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ ప్రసాద్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టి నియోజక వర్గాలను ఆదర్శంగా అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.



షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న లాల్ కృష్ణ ప్రసాద్.



## బొంరాస్‌పేట్‌లో దివ్యాంగుల ర్యాలీ



బొంరాస్‌పేట్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న దివ్యాంగులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (డిసెంబరు 7): ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా గురువారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని దివ్యాంగులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీయం అంజిలయ్య, సీసీలు అజీజ్, శిరీష, దివ్యాంగులు పాల్గొన్నారు.

## జనవరి 4 నుంచి 10 వరకు ఎలిమెంటరీ డిప్లొమా పరీక్షలు

### ★ జిల్లా విద్యాశాఖ అధికారిణి ఐ.విజయ కుమారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07): విద్యా సంవత్సరం 2022 – 2024 కు సంభందించిన డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ మొదటి సంవత్సరం పరీక్షలు 2024 జనవరి 4 నుంచి 10 వరకు నిర్వహించబడు తాయని, అందువల్ల సదరు కళాశాల ప్రధానోపాధ్యాయులు ఈ విషయాని గ్రహించి తమ కళాశాల విద్యార్థులకు తగు సూచనలు ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి ఐ. విజయ కుమారి సూచించారు.

## కొడంగల్ ఎమ్మెల్యే రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం గర్వకారణం



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 7): కొడంగల్‌లో ఎమ్మెల్యేగా గెలుపొందిన ఎనుముల రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం గర్వకారణమని కురుమ సంఘం వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.నాగప్ప, రాంచందర్, ఆర్.భాస్కర్, నర్సప్ప, గోపాల్, మల్లప్ప, వెంకటమ్మ, దౌల్తాబాద్ మండలం నర్సాపూర్ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే ఎనుముల రేవంత్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో కొడంగల్ నియోజకవర్గం అన్నీ విధాలుగా అభివృద్ధి అన్నీ చెందేందుకు అవకాశం ఉందని వారు ఆకాంక్షించారు.

# ఆలయమొక్కటే కాదు..

# అనంత గిరి కొండలు అనంత పద్మనాబుడివే...

- గిరి ప్రదక్షిణకు ఏర్పాట్లన్నీ దేవాదాయశాఖ చేయాలి
- ఆలయం యొక్క అధికారిక వేడుకగా గుర్తించాలి
- హిందూ జనశక్తి వ్యవస్థాపక అధ్యక్షులు లలిత్ కుమార్ డిమాండ్



గిరి ప్రదక్షణలో మాట్లాడుతున్న హిందూ జనశక్తి వ్యవస్థాపక అధ్యక్షులు లలిత్ కుమార్.

వికారాబాద్,మేజర్‌న్యూస్(డిసెంబర్07): అనంతగిరిలో ఉన్న ఆలయమే కాకుండా ఆలయంతో పాటు ఉన్న అనంతగిరి కొండలన్నీ అనంత పద్మనాభస్వామివే నని హిందూ జనశక్తి వ్యవస్థాపక అధ్యక్షులు లలిత్ కుమార్ అన్నారు. గురువారం హిందూ జనశక్తి, మాణిక్ ప్రభు సంస్థాన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే అనంత గిరి ప్రదక్షిణ కార్యక్రమం ఉదయం సమయం 5 గంటలకు ప్రారంభమైన వివిద ఆలయాల గుండా కొనసాగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.....

అనంత పద్మనాభ స్వామి ఆలయం తో పాటు అనంతగిరి కొండలు అన్నీ ఆలయం పరిదిలోకి వస్తాయన్నారు. ఈ కొండలను అన్యాక్రాంతం అవకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంత గిరి ప్రదక్షిణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భక్తితో పాటు పర్యావరణం కాపాడుకోవడమే నన్నారు . 25 కిలోమీటర్ల పాటు నడిచే పాదయాత్రలో ప్రతీ సంవత్సరం భక్తుల సంఖ్య పెరుగుతోందని చెప్పారు. ఈ యాత్రకు దేవాదాయశాఖ ఎలాంటి వసతులు సమకూర్చక పోవడం బాధాకరమని చెప్పారు. వచ్చే సంవత్సరం ఈ యాత్రను అనంత పద్మనాభ స్వామి ఆలయ అధికార కార్యక్రమంగా గుర్తించాలని అన్ని సదుపాయాలను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆద్యాత్మికతో పాటు ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడే ఈ యాత్రకు అటవీశాఖ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంత గిరి ప్రదక్షణ రూపకర్తలు, హిందూ జనశక్తి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు సదానంద రెడ్డి, సీనియర్ పాత్రికేయులు అమ్రాది నర్సింహులు, టాపస్ జిల్లా అధ్యక్షులు అంజి రెడ్డి, హిందూ జనశక్తి జిల్లా అధ్యక్షుడు సారా జగన్, కన్వీనర్ జాక వెంకటేష్, బిజెపి ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, రామల విజయ్ రాజ్, ఆనందం, సుధీర్ పటేల్, తదితరులు పాల్గోన్నారు.

# జిల్లా నేతలకు కీలక పదవులు

- కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్ రెడ్డికి సిఎం
- వికారాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన ప్రసాద్ కూమార్‌కు అసెంబ్లీ స్పీకర్

వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07)ః తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన మూడవ అసెంబ్లీ ఎన్నికల్లో వికారాబాద్ జిల్లాకు అత్యంత కీలక రెండు పదవులు వరించాయి. వీటిలో అతి ముఖ్యమైన తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, మూడవ శాసనసభ ప్రతినిధిగా గడ్డం ప్రసాద్ కుమార్‌లు నియమితులయ్యారు. రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి పై 32,532 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అదేవిధంగా గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ పై



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

12,893 ఓట్ల మెజార్టీతో గె లుపొందారు. ఎనుముల రేవంత్ రెడ్డి జెడ్ పి టి సి స్థాయి నుండి సీఎం పదవి వరకు ఎదిగారు. మల్కాజ్ గిరి ఎంపిగా పనిచేశారు. గడ్డం ప్రసాద్ కుమార్ మర్పల్లి మండల పరిషత్ అధ్యక్షుని స్థాయి నుంచి అసెంబ్లీ స్పీకర్ స్థాయికి ఎదిగారు. ఇద్దరు అగ్ర నాయకుల నేతృత్వంలో వికారాబాద్ జిల్లా అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని జిల్లా ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్

## రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారానికి బయలు దేరిన కాంగ్రెస్ శ్రేణులు



కందుకూరు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 07): కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ సాధించిన తెలంగాణలో నూతన ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్ళారు. గురువారం కందుకూరు మండలం నేదునూరు గ్రామం నుండి వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా మైనార్టీ సెల్ ప్రధానకార్యదర్శి ఎండి అఫ్జల్‌బేగ్ ఆధ్వర్యంలో ఎల్‌బి స్టేడియానికి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రేవంత్‌రెడ్డి, రెండవ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయండం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను నెరవేర్చేందుకు చేశారని తెలిపారు. రాష్ట్రంలో ఇక నుండి దురంహాకార పాలనకు చరమగీతం పాడిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్టంలో ప్రజలు కాంగ్రెస్ పాలనలో సుభిక్షంగా ఉంటారని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన వెంటనే ప్రజలకు స్వేచ్చాయుత వాతావరణం లభించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎగిరిశెట్టి నర్సింహ, మన్నే కర్ణాకర్‌రెడ్డి, నాయకులు హరికృష్ణారెడ్డి, మహిపాల్‌రెడ్డి, బోయ కుమార్, దర్శన్, ఆరోగ్యరెడ్డి, రామ్‌రెడ్డి, శ్రీకాంత్, జంగయ్య, సాల్మాన్, దస్తగరి, నారంజి, అమీర్ బేగ్, ఎర్ర నర్సింహ, మహేష్, ప్రశాంత్, పాండు, సుధాకర్, కుక్క రాజు, శంకర్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## కోనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

★ జిల్లా వ్యవసాయాధికారి గోపాల్



మిట్టకోడూరు లో వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి గోపాల్

పరిగి మేజర్ న్యూస్ (డిసెంబర్ 07)ః కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని జిల్లా వ్యవసాయాధికారి గోపాల్ అన్నారు. గురువారం పరిగి మండలం పరిధిలోని మిట్టకోడూరు, సుల్తాన్ పూర్ గ్రామాల లో పి.ఏ.సి.ఎస్ అధ్వర్యంలో కొనసాగుతున్న వరి కొనుగోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కొనుగోలు కేంద్రాల్లో వసతులు, తాడుపత్రిలు, గోనెసంచులు, బరువు చూసే కాంటలు ప్రతి కొనుగోలు కేంద్రము లో ఉంచాలాని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు వరి పండించిన రైతుల పొలాల దగ్గరికి వెళ్లి ధాన్యం లో తేమ శాతం 17% కంటే తక్కువ ఉంటేనే టోకెన్లు ఇవ్వాలని సూచించారు. రైతులు ధాన్య న్ని ఎండ పెట్టుకుని, శుభ్రపరిచి నిర్ణయించిన తేదీ రోజు కేంద్రానికి తీసుకురావాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పరిగి డివిజన్ వ్యసాయ సహాయ సంచాలకులు డి.ఎస్.లక్ష్మి కుమారి, పరిగి మండల వ్యవసాయాధికారి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వర్గ ప్రమాణస్వీకారంలో పాల్గన్న కాంగ్రెస్ నాయకులు



మహేశ్వరం, మేజర్ న్యూస్ (డిసెంబరు 7): తెలంగాణ నూతన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి బయలుదేరి అక్కడ జరిగినటువంటి మంత్రి వర్గ ప్రమాణస్వీకారంలో మహేశ్వరం కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది .గురు వారం యొక్క కార్యక్రమం అనంతరం ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలపై మొదటి సంతకం చేసి చట్టబద్ధత కల్పించడం చాలా ఆనందంగా ఉంది కాంగ్రెస్ పార్టీ ప్రతి పథకం ప్రజా ప్రయోజనాన్ని చేకూర్చేలా బడుగు బలహీనులను ఆదుకునేలా పథకాల రూపకల్పన జరిగింది ఆ పథకాల అమలు కూడా చేయడంలో మా ప్రభుత్వం ముందుకు రావడం మాకు చాలా ఆనందాన్నిస్తుంది అని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు గొల్లూరి తెలిపాడు తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించినందుకు ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో కేఎల్ఆర్ తో పాటు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు గొల్లూరి కిసాన్ సెల్ అధ్యక్షుడు ప్రవీణ్ ,రఘు,రమేష్,ఎండి ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాతకు శుభాకాంక్షలు షేక్ అఫ్జల్



జల్‌పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్07)మహేశ్వరం అభివృద్ధి ప్రదాత సబిత ఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన జల్ పల్లి మున్సిపల్ కౌన్సిలర్ షేక్ అఫ్జల్. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మహేశ్వరంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా మూడవసారి గెలుపొందిన సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి గురువారం శుభాకాంక్షలు తెలిపారు జల్ పల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్ షేక్ అఫ్జల్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.జల్ పల్లి మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి పనులు చేసి అసెంబ్లీ ఎన్నికలలో మహేశ్వరం బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో విజయ కేతనం ఎగిరేసిన సబితా ఇంద్రారెడ్డి.ప్రజా సమస్య తన సమస్యగా భావించి జల్ పల్లి మున్సిపాలిటీలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశారని ఆయన గుర్తు చేశారు. ప్రజలకు చేసిన అభివృద్దే సబితా ఇంద్రారెడ్డిని గెలిపించిందని షేక్ అఫ్జల్ అన్నారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో

## రాష్ట్రం మరింత అభివృద్ధి

★ మొరంగ పల్లి గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు పులిగారి బాబు



మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 07)ః తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టినసందర్భంగా మరియు అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం అభినందనీయమని రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని మొరంగ పల్లి గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు పులిగారి బాబు అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కెసిఆర్ ప్రభుత్వ పాలనలో ప్రజలు విసుకు చెందారని అందుకే ప్రజలు మార్పు కోరి కాంగ్రెస్‌ను గెలిపించారన్నారు. 6 గ్యారెంటిలతో రాష్ట్ర అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. రేపు ఉదయం అమౌంట్ పంపిస్తాఓకే అన్న రేపు తప్పకుండా పంపించగలరు.